శ్రీమద్రమారమణ గోవిందో హర్!

భక్త మహాజనులారా!

ఇది కాఫీ పురాణమను సత్కథ! అమృతం కోసం సురాసురులు క్షీరసాగరమథనం సాగిస్తున్న సమయాన ... ఆ యొక్క పాల 'సీ' నుంచి పుట్టిన విషాన్ని పాలసీలాగా ఈశ్వరునికి అంటగట్టి



**... ఇన్సూరెన్సు సొమ్ము నొక్కేసిన అధికారగణంలాగా దేవతలు అందరూ అమృతాన్ని పంచేసుకున్నారట! మృత్యువు రాని కారణాన - దేవగణం ... రోజులూ, వారాలూ, నెలలూ, ఏళ్లూ -గడిపేసీ గడిపేసీ విసిగిపోయి ... నిర్లిప్తత + నీరసం జుగల్ 'బందీఖానా' అయిన ఓ విషాద స్థితికి చేరుకున్నారట.**

బ్రేక్ ఫ్రమ్ రొటీన్ లేని కారణాన బోరు కొట్టి, ఏం చేయాలో బీరు పోక నీర్స మొచ్చి, ఆబోరు దక్కించమని బ్రహ్మదేవుని వేడుకొందామని సత్యలోకానికి ప్రయాణం సాగించారట. ఎలాగయ్యా అంటే - 'దొంగ దొంగ' చిత్రంలో "ఏటిలోని చేపలంట" అనే వరసలో పాట :

సత్యలోక బ్రహ్మ యంట! హైలెసా హైలెసా
సత్యమైన దేవ మంట! హైలెసో హైలెసో
పలు వరాల నొసగు నంట హైలెసో హైపలెసో
నీరసాలు తొలగు నంట హైలెసా హైలెసా

తమ నాయకుడైన ఇంద్రుడిని పల్లకీలో మోసుకుంటూ హైలెసా హైలెసా అంటూ తాము "హైయ్యా? లెస్సా?" అని తర్కించుకుంటూ సత్యలోకం చేరుకున్నారు.

కానీ అక్కడ బ్రహ్మదేవుడి పరిస్థితి కూడా దేవతల సీనుకు డిటో మార్కు లాగానే ఉంది.

రోజు రోజుకూ పెరుగుతోన్న జనాభాకి తలరాత రాయటానికి కంప్యూటర్ ద్వారా ఆధునిక పరికరాలు సత్యలోకంలో ఇన్‌స్టాల్ చేసి నప్పటికిన్నీ, జనాభా అంతకు అంతింతలు పెరిగిపోతున్న కారణాన - నాలుగు తలకాయలు ఓవర్ టైమ్ చేస్తు న్నప్పటికిన్నీ

# కాఫీ పురాణము అను "హార" కథ

ఎమ్వీయస్. రామ్‌ప్రసాద్



బ్రహ్మదేవుడికి ఫైల్స్ పెండింగ్ ఉండి పోతున్నాయట!

ఒకటో నంబరు తలకాయకీ, మూడో నంబరు తలకాయకీ ఉన్న కమ్యూనికేషన్ ప్రాబ్లమ్స్, నిధుల కొరత, ఇబ్బందికి తగినంత సిబ్బంది లేకపోవడం వగైరా సమస్యలతో బ్రహ్మదేవుడు కూడా నీరసజ్ఞుడు అయినాడట! ఆయన ఏ మనుకుంటున్నా డయ్యా అంటే -

'రోజా' చిత్రంలో "నా చెలి రోజావే" అనే పాట చరణం వరసల్లో పాట :

నాల్గు తలల భారము
మోయలేదు ఓపిక
సృష్టి కార్య మంతను
నేటితోనే స్టాపిక

శిరము బరువు తోడుగా
ఉరము బరువు చేరెగా
అన్ని పనులు వీడనా?
ఎవరినైన వేడనా?
సుఖము శాంతి లేని
సృష్టి ఎందు కంటా!
ఎవరి కనులో వాలి
దృష్టి సోకె నంటా!
తరిగేదెలా? కరిగేదెలా? రోజు!"

అని తనకు తానే నిలువెత్తు క్వొశ్చన్ మార్క్స్, ప్రశ్నల పరంపరలో మునిగి తేలుతున్నాడట!

శరణడగ వచ్చిన దేవతలు
తరణోపాయం సెల విమ్మనగా ...

"రోలేశ్వర్రావు గారొచ్చి డోలేశ్వర్రావు గారి దగ్గిర మొర పెట్టుకున్నట్టుంది" అని మనసులో అనుకుని, "దేవతలారా! నా నాలుగు తలకాయలకి వైరస్ సోకిన కారణాన, సాఫ్ట్ వేర్ పని చేయక, నేను ప్రస్తుతం ఆలోచించే పరిస్థితిలో లేను. 'మీ' 'నా' సమస్యలను పరిష్కరించ గలవాడు ఆ 'మీనా'వతారుడే! 'నా' వాడు 'మా' వాడు అని అందరూ అనుకొనే 'నామా'ల వాడే! ఆ విష్ణుమూర్తినే మనం శరణు కోరుదాం" అని వైకుంఠానికి బయలుదేర దీశాడట!

వారు అలా వెళ్లబోతున్నంతలో అక్కడే కాస్త అసింటా గాఢ నిద్రలో మునిగిన ఓ మహానుభావుడు కనబడ్డాడు. (సర్వులూ) సకలలోరాలూ సమస్యలలో మునిగి కొట్టుకు పోతున్న సమయాన హాయిగా నిద్ర బోతోన్న అతగాడు కుంభకర్ణుని దగ్గిర బంధువా అని సందేహించి, ఆ యొక్క ఇంద్రుడు నివృత్తికై బ్రహ్మదేవుని అడిగాడట -

"స్వామీ! రావణ బ్రహ్మాది మీ వంశమేనని ఎవరో అనగా విన్నాను. ఈ మహానుభావుడు ఎవరు? కుంభకర్ణుని దగ్గిర బంధువా?" అని సందేహం వెలిబుచ్చాడట.

అపుడు బ్రహ్మదేవుడు కాస్త చిన్నబోయిన వదనాలతో "కాదునాయనా! ఈతడు సాక్షాత్తూ కుమారుడు నారదుడు. 'సోషల్' సర్వీసు తిరిగి తిరిగి అలసి సొలసి ఈ 'శోషల్' సర్వీసులో పడ్డాడు" అని దిగులు ప్రకటించాడు.

'ముందు భజన - వెనక విభజన' అనే తన సిద్ధాంతంతో, స్తబ్దత నిండిన లోకంలో చలనం కలగజేయటానికి కలహాలను సృష్టించే ఆ నారదమునీశ్వరుని వేడుకొంటే తమ నిర్లిప్తతనూ, నిరాసక్తతనూ పారద్రోలే కదలిక సృష్టిస్తాడేమోనన్న ఆశతో దేవేంద్రుడు ఎలా వేడుకొన్నాడయ్యా అంటే -

'శారద' చిత్రంలో "శారదా నను చేరగా" అనే పాట వరసలో

పాట : నారదా!
పోజే మారదా?
నారదా!
డ్యూటీ మారదా?
ఏవిటయ్యా నిద్ర?
ఈ మారని ఒకటే ముద్ర!
ఓ నారదా మారదా నారదా!
కుంభకర్ణుని కజిన్ నీవని
నిన్నే లేపను ఎవరి తరమని
మేము తలిచామే
ముదు భజనల వెనుక విభజనల
కలహభోజనము లే ఈజనము
విసిగి పోయారే!
స్తబ్దత తొలిగే
చలనం వెలిగే
కదలిక తీసుకు రావయ్యా
ఓ నారదా రారాదా నారదా!"

అని పాడుకొన్నాడు. వేడుకొన్నాడు.

ఓపిక లేని నారదుడు మెల్లగా కనులు తెరిచి ఏమని సెల విచ్చాడయ్యా అంటే -

'ప్రేమ' చిత్రంలో "ఐయామ్ సారీ" అనే పాట వరసలో

పాట : "ఐయామ్ సారీ! సో సారీ" ॥2॥
తిరిగి తిరిగీ కాళ్లు వాచే
నా కోసమే ఈ నిద్ర వేచే
నారాయణ నారాయణా
మానేశా పారాయణా"

అని తన అశక్తతను చెప్పి కునుకులో మున కేశాడు.

ఇకను లాభం లేదరని సర్వులూ ఆ విష్ణుమూర్తిని వేడుకొందామని పాలకడలి కేసి సాగిపోయారు. అల్లంత దూరాన పాలకడలి కనబడగానే వారిలో కాస్త ఉత్సాహం 'పాలపొంగు'లా పొంగింది. వెంటనే 'బొంబాయి' చిత్రంలో "అది అరబిక్ కడలందం" అనే పాట వరసలో


పాట : "అది పాల కడలందం
ఆ సొగసే కన్నామే
కని మోహనరూపం
తొలగెను పాపం
మోక్షం అడిగామే
హమ్మ హమ్మ హమ్మ హమ్మ హమ్మ
శోష హమ్మ హయ్యో షమ్మా!"

అని పాటలోనే నీరస పడ్డారు.

అయితే కడుంగడు చిత్రముగా ఆ యొక్క దేవదేవుడు కూడా ఆ డిటో రిపోర్టే అందించాడు.

భూలోకంలో నానాటికీ పెరిగిపోతున్న కుంభకోణా లూ వగైరాల కారణంగా లక్ష్మీదేవి రోజు రోజుకీ వన్నె తరిగిపోవడం గమనించి, "స్విస్ బ్యాంక్‌లో లక్ష్మీదేవి బందీ అయిపోయే రోజు దగ్గిరలోనే ఉంది" అని బెంగ పెట్టుకున్నాడు విష్ణుమూర్తి. ఆ బెంగతోనే చిక్కి సగ మైపోయాడు అర్ధనారీశ్వరుడిని ఇమిటేట్ చేస్తూ!

"సకల నిక్కులకూ టానిక్కు అందించగల వాడు ఆ పరమేశ్వరు డొక్కడే! ఆయననే శరణు వేడు కొందాం!" అని విష్ణుమూర్తి సెల విచ్చిన కారణాన అందరూ శివుని దర్శనానికి బయలుదేరారు.



అక్కడ పరమశివుడు తాండవశివుడై చెలరేగు తున్నాడట.

శివపాదమంజీర నాదం విన్న భక్తు లందరూ ఆహ్! చర్యానంద భరితు లయ్యారు.

దేవతల శాసనసభాసంఘం నాయకుడు తన సందేహం వెలిబుచ్చాడు.

"ప్రభో ఈశ్వరా! బ్రహ్మవిష్ణులతో సహా దేవత లందరూ రసహృదయు లైనారు. అయననూ

శివ పాద మంజీరనాదమే కాని

శివ పాద మందుజీరనాదము

వినకుంటిమి.

మీ ఉత్తేజానికీ, మా ఉత్త తేజానికీ కారణం తెలియజేయండి స్వామీ! మమ్ము కటాక్షించండి స్వామీ!" అని ముకుళితహస్తాలతో ప్రార్థించాడు.

అర్ధనారీశ్వరుడు అర్ధాంగి వంక చూసి అర నవ్వు శాంక్షను చేశాడు. ఉ ప్పందుకొన్న ఆ పార్వతీదేవి ఏవందయ్యా అంటే, "ఏ ఏవుంది? క్షీరసాగర కుంభకోణంలో వట్టి పోయిన షేర్లు మా బోళాశంకరుడికి అంటగట్టి, లగ్జరీ జరీ చీర్లు మీరుంచుకున్నారు." లక్ష్మీదేవి సంగతి సూచ్యంగా చెపుతూ, విష్ణుమూర్తి కేసి ఓరకంట చూస్తూ - "హరాయించుకో లేక ఇపుడు "హరా!" అంటున్నారు, అమృతం తాగిన వాళ్లు 'హరీ'మంటం కుదరదు కాబట్టి" దీర్ఘాలు తీసిం దావిడ.

"గరళాన్ని ఆయన గళంలో దాచుకుంటే నేను గుండెల్లో దాచుకున్నాను" జోడించింది ముక్కు చీదుతూ.

శరణార్థులు సంకటస్థితిలో పడ్డారు.

'గంగ ఆయన నెత్తి నుంటే ఈవిడకి జలు బేమిటో' అనుకొన్నారు మనసులో.

పైకి ఏమనాలో తోచక, డైలాగు మరిచిపోయిన వర్ధమాన నటులలాగా బిత్తరచూపులు చూస్తూ నిలబడ్డారు.

పరిస్థితి పన్నెండో రీలులాగా విషమం అవుతోందని గమనించిన భవహరుడు హృదయం యొక్క మెల్టింగ్ పాయింట్ తక్కువ అవటం మూలాన - గుండె కరిగిన బోళాశంకరుడు, "నేను కంఠంలో దాచుకున్న హాలాహలం తాలూకు ప్రభావం నా శరీరంలో ఎప్పటి కప్పుడు కొత్త ఉత్సాహం నింపుతోంది. అంచాత ... తాగు మోతాదలోకాక తగు మోతాదులో మీరూ ఆ హాలాహలమే సేవించండి" అని సొల్యూషన్ చెప్పాడు.

కింద నించీ అపుడు హాహాకారాలూ, ఆర్తనాదాలూ వినబడ్డాయి.

ఏవిటాని ...పరకాయించి చూస్తే బూలోకంలో తపస్సు చేసుకునే ఓపిక కూడా లేక మానేసిన మహర్షు లందరూ - "దేవా! మీరు సాక్షాత్తూ పరమేశ్వరులు. కాన, గళమున గరళమును బంధించినా ముఖమున చిరునగవు చిందించగలరు. కానీ, అల్ప మానవులమైన మేము హాలాహలము కోలాహలము భరించుట కాదు గదా, వద్ద కైననూ చేరలేమే! మా కేదీ దారి?" అని కొశ్నించిరి.

వారికి తగిన మార్గం చూపించటానికి అశరీరవాణి నోరు చేసుకోవాల్సి వచ్చింది -

"ఉమపతి హాలాహలము తాగ

చిమచిమ యనిపొంగి చుక్క భూమిన్ వ్రాలెన్

వామ వృక్షము 'కాఫీ'గ జన్మించెన్

ఆమా! కాఫీ తాగని వానికి తథ్యముగ నీరస మొచ్చున్."

మార్గాంతరం విన్న భక్త కోటి సంతసించిరి. మునీశ్వరునలకు కామధేనువు కాఫీ ధేను వైంది.

"కాఫీ హై! బస్ కాఫీ హై!" అనుకొంటిరి సాధారణ మానవులు.

సరస్వతీదేవి నిత్యము వీణపై 'కాఫీ' రాగమును పలికింప ... బ్రహ్మదేవుడు సృష్టికార్యమే నిమగ్న మయ్యాడు.

ప్రాతఃకాలము నందే నారద మహాముని తెచ్చిన కాఫీ పొడరును అందుకొని ఆ యొక్క లక్ష్మీదేవి స్టైయిన్ లెస్ స్టీలు గిన్నెతో స్ట్రెయిన్ లెస్‌గా క్షీరసంద్రం నుంచి కాసిన్ని పాలు తీసుకుని - ఆది శేషుల 'బుస్ బుస్'ల నుంచీ పుట్టిన వేడితో కాఫీ 'బుసబుస' పొంగు వరకూ కాగబెట్టి , సర్వులకూ సర్వశాయు ... వైకుంఠము హాయిగ నుండెను. మరంచాత ... కాఫీ! నీ నామరూపములకు నిత్యజయమంగళం!

ఫలశ్రుతి :

ఈ కాఫీ పురాణమును విన్న వారు, కన్న వారు, ప్రతి దినము, నిష్ఠతో కాఫీని తయారు చేసి, అధమం నలుగురు భక్తులకుసమారాధన చేయవలెను. గృహమునకు వచ్చిన ప్రతి అతిథికిన్నీ (వారు వలదని వారించుచున్ననూ వినక) రెండు చుక్క లైననూ వారి గొంతలో పోయవలెను.

శ్రీమద్రమారమణగోవిందో హర్!

## కస్తూరి

ఇది ఒక సువాసన ద్రవ్యం మాత్రమే కాదు, మందుగా కూడా ఉపయోగించవచ్చు. న్యుమోనియా, టైఫాయిడ్, ఆస్త్మా, దగ్గు, మూర్ఛ, హిస్టీరియా, నరాల బలహీనతలవంటి అనేక వ్యాధులకు దీనిని ఔషధంగా వాడతారు. కస్తూరి మృగం నుంచి లభించే దీనికి గతంలో ఎంతో ప్రాముఖ్యం ఉండేది. మగ కస్తూరి మృగాల కాళ్లమధ్య పొట్టకింద కస్తూరి పేరుకుని ఉంటుంది. కస్తూరిని ఉత్పత్తి చేసే గ్రంథిని వైద్య పరిభాషలో 'పాడ్' అంటారు. బాగా ఎదిగిన మృగం నుంచి దాదాపు 20 గ్రాముల కస్తూరి లభిస్తుంది. ఈ రోజున జపాన్‌లోనే అత్యధికంగా మందుల కోసం కస్తూరిని ఉపయోగిస్తున్నారు. ఈ మృగాలు అర్ధ శతాబ్దం క్రితం మనదేశంలోనూ, నేపాల్, టిబెట్, చైనా, హాంగ్‌కాంగ్‌ల లోనూ అసంఖ్యాకంగా ఉండేవి. ఆ జాతి క్రమంగా వేటగాళ్ల అత్యాశకు అంతరించిపోతోంది. హిమాలయాల్లో సంచరించే వీటికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ రోజున వీటి ఫొటో చూడటం కూడా అసాధ్యమైపోయింది.

- శ్రీవాసవ్య